జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 11

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- సాదాబైనామా పరిష్కారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2 లో...








# "డిమాండ్లు తీర్చండి... లేకుంటే ప్రాణాలు అర్పిస్తాం"

- ఆర్టీసీ డ్రైవర్ ఆత్మాహుతి యత్నం రాష్ట్రాన్ని కుదిపింది
- తదుపరి కార్యాచరణ ప్రకటించానున్న కార్మిక సంఘాలు
- భగ్గుమన్న ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లా
- ఉద్యమం నీరుగారుతు న్నదని మనస్తాపం
- పలు రూట్లకు బస్సులు నడపటంతో తీవ్ర ఉద్రిక్తత

**వరంగల్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు మళ్లీ భగ్గుమంటున్న వేళ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతను సృష్టిస్తోంది. గత రెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ కార్మికులు సమ్మెకు దిగగా, ప్రభుత్వం స్పందించకపోవడం పరిస్థితి మరింత తీవ్రమైంది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని నర్సంపేట డిపోలో చోటుచేసుకున్న సంఘటన అందరినీ కలచివేసింది. ఆ డిపోకు చెందిన ఓ ఆర్టీసీ డ్రైవర్ బోలే శంకర్ గౌడ్ తీవ్ర ఆవేదనతో పెట్రోల్ పోసుకొని తనపై తాను నిప్పంటించుకోవడం రాష్ట్రాన్ని షాక్‌కు గురిచేసింది. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఈ ఆత్మాహుతి యత్నం చేసినట్లు సమాచారం. సాక్షుల కథనం ప్రకారం.. డిమాండ్ల పరిష్కారం కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాకపోవడంతో డ్రైవర్ తీవ్ర మానసిక ఒత్తిడికి

మిగతా 2 లో...

## రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి ):** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రానికి ఎన్ని గ్రామాల నుండి ధాన్యం వస్తోంది, టోకెన్ వ్యవస్థ అమలు ఎలా జరుగుతోంది, ధాన్యం నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు వంటి అంశాలను కలెక్టర్ అధికారులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు

మిగతా 2 లో...

## రైతును రాజు చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం..!

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.2,400 మద్దతు ధర
- దళారులను నమ్మి మోసపోవద్దు:రైతులకు ఎమ్మెల్యే పిలుపు

2 లో...



## తెలంగాణ ఆర్టీసీ కార్మికుడి విషాదాంతం...

### చికిత్స కోసం తరలిస్తుండగా శంకర్ గౌడ్ మృతి

**నర్సంపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తెలంగాణ ఆర్టీసీకి చెందిన కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చివరకు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చడంతో పాటు ఆర్టీసీ కార్మికుల్లో ఆందోళనకు దారితీసింది.

సమాచారం ప్రకారం, మధ్యాహ్నం సుమారు 3 గంటల 30 నిమిషాల సమయంలో శంకర్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఈ తీవ్ర చర్యకు పాల్పడ్డాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, తీవ్రమైన గాయాలతో ఉన్న ఆయనను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. అత్యవసర ఏర్పాట్ల మధ్య ఆయనను





మిగతా 2 లో...

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- సాదాబైనామా పరిష్కారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి ):** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, సాదాబైనామా పరిష్కారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తు దారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సాదాబైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు న్యాయం చేయడం, వారి హక్కులను రక్షించడం, భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## "డిమాండ్లు తీర్చండి_ _ _ లేకుంటే ప్రాణాలు అర్పిస్తాం"




(మొదటి పేజీ తరువాయి... )

లోనయ్యాడని తెలుస్తోంది. ప్రైవేట్ డ్రైవర్ల తో పోలీసులు ముందుండి బస్సులు నడుపుతూ సమ్మె ఉధ్రుతి తగ్గిస్తూ ఉండటంతో మనస్తాపంతో ఆత్మహుతికి పాల్పడినట్టు తోటి ఉద్యోగులు వాపోతున్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ భద్రతపై అనిశ్చితి అతడిని ఈ దారుణ నిర్ణయానికి నెట్టినట్టు సహచరులు తెలిపారు. ఘటనతో ఒక్కసారిగా నర్సంపేట డిపో పరిసరాలు ఉద్రిక్తంగా మారాయి. సహచరులు వెంటనే స్పందించి మంటలను ఆర్పి, తీవ్ర గాయాలతో అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కార్మిక సంఘాలు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ వర్గాలు కూడా స్పందిస్తూ బాధిత కుటుంబానికి సహాయం అందించాలని కోరుతున్నాయి. ఈ సంఘటన తెలంగాణలో కార్మికుల సమస్యలు ఎంత తీవ్రమైపోయాయో మరోసారి చూపించింది. చర్చల ద్వారా పరిష్కారం లేకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు






**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 23** గణపురం మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన ఎన్నిండ్ల శంకర్ తన ద్విచక్ర వాహనంపై కొత్తపల్లి గ్రామం నుండి గణపురం మండల కేంద్రానికి వస్తున్న క్రమంలో మండల కేంద్రానికే చెందిన గుడిశాల సరోజన రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్ తలకు ముఖానికి గాయాలు కాగా సరోజన మోకాలు విరిగింది. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## తెలంగాణ ఆర్టీసీ కార్మికుడి విషాదాంతం

(మొదటి పేజీ తరువాయి... )

తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే శంకర్ గౌడ్ మృతి చెందినట్లు సమాచారం. వైద్యుల ప్రకారం, ఆయన శరీరం సుమారు 90 శాతం కాలిన గాయాలకు గురవడంతో ప్రాణాలు నిలవలేకపోయినట్లు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. ఇక ఈ ఘటనపై తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తూ, కార్మికుల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషాద ఘటనతో నర్సంపేట పట్టణంలో దుఃఖ వాతావరణం నెలకొంది.

## రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలి



(మొదటి పేజీ తరువాయి... )

, ప్యాడీ క్లీనర్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న కాటన్ జిన్నింగ్ మిల్, ములుకనూరు రైస్ మిల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత కార్యకలాపాలను సహకార సంఘం చైర్మన్ అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడి కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పొందారు. సహకార సంఘం అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ములుకనూరు సహకార సంఘం చైర్మన్ అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, డీసీఎస్‌వో వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, ఏడీఏ ఆదిరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏవో పద్మ, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం. ప్రకాష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధ వంతంగా నిర్వహించాలని ములుగు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎం.ప్రకాష్ ఎన్యుమరేటర్స్/సూపర్ వైజర్లకు తెలిపారు. గురువారం మొదటిరోజు మున్సిపాలిటీ ములుగు జనగణన,ఇండ్ల గణన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి గేస్ట్ హౌస్ ములుగులో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ.. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని,ప్రక్రియ నిర్వహణ,మొత్తము 33 ప్రశ్నలతో కూడిన వివరాలు ఉంటాయని ప్రతి ప్రశ్నకు తగిన సమాదానాన్ని సరిగా నమోదు చేయాలన్నారు. తొలుత మే 11 నుండి జూన్ 9 వరకు సర్వే చేపడతామని ఆ తర్వాత రెండవ విడత 2027 ఫిబ్రవరిలో జనాభా గణన సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ములుగు మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ ఇంచార్జ్ అధికారిగా వ్యవహరిస్తారని, ఏ.మధుసూదన్,డి.వెంకటేశ్వర్లు పర్యవేక్షకులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో భూక్య లాల్, గణాంకాధికారి,హమీద్, మాస్టర్ ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం..!

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.2,400 మద్దతు ధర
- దళారులను నమ్మి మోసపోవద్దు:రైతులకు ఎమ్మెల్యే పిలుపు



**సంగెం,ఏప్రిల్23 (ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని,రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం రోజున కాపులకానపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (FACS) ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా మొక్కజొన్నకు క్వింటాల్‌కు 2,400 రూపాయల మద్దతు ధర లభిస్తుందని,రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్,ఎమ్మార్వో రాజకుమార్,నీరజ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమేష్,రావుల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చంద్రమౌళి,మండల అధ్యక్షులు సొల్లేటి మాధవరెడ్డి,మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,సొసైటీ మాజీ చైర్మన్ దొమ్మటి సంపత్ ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి విరాళంఅందజేత

- మంత్రి పొన్నం ప్రభాకర్ తరపున అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఈనెల 26 27 28. తేదీలలో జరగనుంది ఎల్కతుర్తి గౌడ సంఘం నాయకులు గౌడ కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి కళ్యాణ మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో మంత్రిని ఆహ్వానించడం జరిగింది మంత్రి పొన్నం ప్రభాకర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి నా వంతుగా 50వేల 116 రూపాయలు కానుకలుగా అందజేస్తానని గౌడ సంఘం సోదరులకు తెలియజేశారు. గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులకు 50, 116 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ మా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి కానుకలు అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి కానుకలు అందజేసినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గొడిశాల యాదగిరి గౌడ్, శనిగరపు వెంకటేష్, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, అంబాల శ్రీకాంత్, జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, గొడిశాల అర్జున్ గౌడ్, వీణవంక రమేష్ చారి, బుచ్చి రాములు గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, కందుకూరి మహేష్ చారి, మరియు గౌడ సంఘం నాయకులు గోడిశాల కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు రవి, రాజేష్ గౌడ్, సుమన్ గౌడ్, విక్రమ్, సురేష్, కుమార స్వామి, శ్రీకాంత్, మహిపాల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులో ఒకరికి 14 రోజుల రిమాండ్

**శాయంపేట ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి:** వరకట్న వేధింపు కేసులో కోర్టుకు సరైన సమయంలో హాజరు కాకపోవడంతో ఒకరికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని తహేరాపూర్ గ్రామానికి చెందిన కోలగాని నవీన్ తన భార్య 2024 సంవత్సరంలో వరకట్నం వేధింపు దరఖాస్తు ఇవ్వగా విచారణ జరిపి నవీన్ పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచడం జరిగింది. నవీన్ సరైన సమయంలో కోర్టు వాయిదాలకు సరిగా హాజర్ కానందున గురువారం నాన్ బెయిల బుల్ వారెంట్ ఎక్సెక్యూషన్ చేసి పరకాల కోర్ట్ లో ప్రవేశ పెట్టగా పరకాల జ్యూడిషల్ మేజిస్ట్రేట్ సాయి శరత్ అట్టి వ్యక్తిని పరకాల సబ్ జైలుకు 14 రోజులు రిమాండ్ తరలించినట్టు తెలిపారు. అదేవిధంగా డ్రంకెన్డ్రైవ్ కేసుల లో ముగ్గురికి 1500 రూపాయల జరిమానా విధించినట్టు తెలిపారు. పత్తిపాక గ్రామానికి చెందిన కత్తి ప్రత్యూష, కత్తి ఓదెలు, కత్తి జామున వీరు బాట విషయంలో గొడవలు పెట్టుకోవడంతో వీరుపై కేసు నమోదు చేయడంతో వీరికి కోర్టు జరిమానా విధించినట్టు తెలిపారు.

## ప్రభుత్వ వైఖరిపై బిజెపి మండల అధ్యక్షుడి ఆగ్రహం



**ఎల్కతుర్తి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ కార్మికుల సమస్యల ను పట్టించుకోకపోవడం వల్లే ఒక డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎల్కతుర్తి మండల బిజెపి అధ్యక్షుడు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు. ఈ ఘటనకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల ను విస్మరించి కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. గాయపడిన డ్రైవర్ కు మెరుగైన వైద్యం అందించి ఖర్చులకు ప్రభుత్వం భరించాలని ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభు త్వం స్పందించకపోతే బిజెపి తరపున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్‌కు రాజస్థాన్ రాష్ట్ర జ్ఞాన ఉదయ ఫౌండేషన్ అవార్డు






**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** ముప్పై ఏళ్లుగా ఆంగ్ల బోధనలో విశేష సేవలు అందిస్తున్న తెలంగాణ మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజస్థాన్‌లోని కోటలో జ్ఞాన్ ఉదయ్ ఫౌండేషన్ వారు ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన 'ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డు'ను ప్రకటించారు. గురువారం వెల్దిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ చేతుల మీదుగా గణేష్ ఈ అవార్డును అందుకున్నారు. గణేష్ తన బోధనలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులలో ఆంగ్ల భాషా పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలోనూ ఆయనకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక పురస్కారాలు లభించాయి. వాటిలో విద్యా రత్న, గురు రత్న, ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు ముఖ్యమైనవి. అంతేకాకుండా, నైజీరియాకు చెందిన అంతర్జాతీయ ఆన్‌లైన్ విద్యా సదస్సు, ఏ వాక్ త్రూ ఎడ్యుకేషన్(ఏ డబ్ల్యూటిఇ)' లో వక్తగా పాల్గొంటూ తన ప్రతిభను అంతర్జాతీయ వేదికపై చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు తోటి ఉపాధ్యాయులు గణేష్ కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ, "నా ఎదుగుదలకు సహకరించిన ప్రిన్సిపల్ , తోటి ఉపాధ్యాయులకు, నా కుటుంబ సభ్యులకు మరియు నిత్యం నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చే నా విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గడ్డం జయశ్రీతో పా టు ఉపాధ్యాయులు రవి, శశికుమారి, సురేఖ, రాజు, మల్లం శ్రీధర్, సౌజన్యప్రి య, పార్వతి, వినీల, రుద్రమదేవి, షహానా, మాలతి, శ్రీను, మోహన్ రావు, వసంత మాధురి, లలిత, అమనగంటి బాలరాజు, రాజయ్య, వెనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 141 వ మే డే వర్ధిల్లాలి గోడ పత్రిక ఆవిష్కరణ

- ప్రపంచ కార్మికులారా ఏకంకండి
- మేడే వర్ధిల్లాలి
- నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటం చేద్దాం
- ఏ ఐ టీ యూ సీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్

**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట 23 ఏప్రిల్ 2026 గురువారం రోజున సివిల్ సప్లై గోదాం ప్రాంగణం లో నర్సంపేట కార్మికుల అధ్యక్షులు బక్కెర కిషోర్ అధ్యక్షతన కార్మికుల సమక్షంలో 141వ మేడే వర్ధిల్లాలి గోడపత్రిక ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని ముందస్తు 141 వ మేడే వర్ధిల్లాలి గోడపత్రిక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మే డే ను జయప్రదం చేయాలని ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకను పూర్తి బాధ్యతతో ఏర్పాటు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 1886 సంవత్సరంలో మే 01న అమెరికా లోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల పోరాటంలో ప్రభుత్వ ఆదేశాలతో పోలీసుల ఎదురుకాల్పులో ప్రపంచ కార్మిక రక్షణ చట్టాల ఉద్యమంలో రక్తపు మడుగులలో ఎర్రటి గుడ్డలను ఎర్రజెండాలుగా చేతబట్టి ప్రాణాలను లెక్క చేయక మృతి చెందిన 8 మంది ఉద్యమనేతలకు ఉద్యమ వందనాలతో ప్రపంచ కార్మికుల రక్షణ కోసం పుట్టిన మేడే వర్ధిల్లాలని ప్రపంచ కార్మికులారా ఏకంకండి నినాదాలతో శాంతి మార్గంలో సంతాపం తెలుపుతూ కార్మిక శ్రమదోపిడిలో కార్మికుల రక్షణ చట్టాలతో చేయి చేయి కలుపుతూ మొదలైన ఉద్యమం కార్మికుల ఉద్యమం మే డే అంటు ప్రపంచ కార్మిక లోకానికి 141వ సంవత్సరపు పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. మేడే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్మికుడు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గాన్ని ఆజ్ఞాపించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను గత ప్రభుత్వాలు ప్రైవేటు వ్యాపారస్తులను పెట్టుబడుదారుల కు అనుకూలంగా మారుస్తూ కార్మిక హక్కులను ఎండ కడుతున్నారని కార్మికుడి శ్రమ దోపిడి వివరిస్తూ ప్రతి కార్మికుడికి 08 గంటల పని 08 గంటలు విశ్రాంతి 08 గంటల వినోదంకై సమయాన్ని కల్పించాలని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లాను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్మికుల కోసం పోరాడాలని కోరారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పోరాటయోధుల స్ఫూర్తిని వివరిస్తూ అన్ని గ్రామాల నుండి పట్టణాలలో ఎర్రజెండాలు సభలు సమావేశాలు ర్యాలీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి కే ఎన్ యు జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య బ్యాటీ కుమార్, బక్కెర కిషోర్ రాజు రమేష్ మహేందర్ కార్మికులు పాల్గొన్నారు.




## రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- సరికొండ కృష్ణారెడ్డి
- ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**రాయపర్తి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం లోని మురిపిరాల, కృష్ణాపురం, పోతే రెడ్డి పెల్లి,గన్నారం, జింకురాం తండా, రాగన్న గూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి టెంకాయలు కొట్టి ప్రారంభించినవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిట వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనువినియోగించుకోవాలని,దాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగవద్దని,రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతుల పంటకు ప్రభుత్వ మద్దతులతో రైతుల పంటకు (సన్నరకం) ప్రభుత్వ మద్దతు ధరతో పాటు రూపాయలు 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే దేశంలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంల గ్రామ సర్పంచ్ గుగులోతు సునీత శ్రీనివాస్,మరియు బ్లాక్ అధ్యక్షుడు గా హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు మండల ముఖ్య నాయకులు స్థానిక రైతులు మార్కెట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణంలో అనధికారికంగా పార్క్ చేసిన వాహనాలను తొలగించాలి

- కలెక్టరేట్ హెచ్ సూపరింటెండెంట్ సీహెచ్. రజిత



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, జనగామ కలెక్టరేట్ ప్రాంగణంలో అనధికారికంగా పార్క్ చేసిన వాహనాలను గుర్తించినట్లు కలెక్టరేట్ హెచ్ సూపరింటెండెంట్ సీహెచ్. రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయ భద్రత, క్రమశిక్షణ, నిర్వహణను దృష్టిలో ఉంచుకొని, ఈ వాహనాలను నేటి (శుక్రవారం) సాయంత్రం లోపు తప్పనిసరిగా తొలగించాల్సి ఉందని సూచించారు. అనధికారికంగా నిలిపిన వాహనాల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, సంబంధిత వాహన యజమానులు తమ వాహనాలను వెంటనే తరలించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అప్పటికీ సూచించిన గడువు లోపు వాహనాలు తొలగించని పక్షంలో 25 న (శనివారం) నాడు క్రేన్లు, టోయింగ్ యంత్రాల సహాయంతో ఆ వాహనాలను తొలగించి, ఐడీఓసీ ప్రాంగణం వెలుపల ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. అందువల్ల, వాహన యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, వెంటనే స్పందించి తమ వాహనాలను తొలగించుకోవాలని కోరారు.

## కునుసోత్ పాండు నాయక్ చిత్రపటానికి నివాళ్లు అర్పించిన మాజీమంత్రి



**రాయపర్తి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వంకుడోత్ తండా గ్రామంలో గురువారంబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కునుసోత్ పాండు నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుమారుడు కే వై నాయక్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ని పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోతి వెంకటేశ్వర్లు చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు కోతి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# గన్స్ నిశ్శబ్దం... ప్రజల మధ్యకు దామోదర్!

- మావోయిస్టు ఉద్యమం నుంచి ప్రజా క్షేత్రంలో దామోదర్ అడుగులు!"
- "మూడు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమం ముగింపు.
- గ్రామంలో దామోదర్ భావోద్వేగ క్షణాలు!"
- భార్య "స్మారక స్తూపం వద్ద కన్నీరు
- ప్రజల మధ్య కొత్త జీవితం మొదలు!"





**ఏటూరు నాగారం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు మాజీ అగ్రనేత బడే చొక్కా రావు అలియాస్ దామోదర్, మూడు దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపిన అనంతరం జనజీవన స్రవంతిలోకి వచ్చి స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన తల్లిని, గ్రామస్తులను ఆత్మీయంగా కలుసుకుని పలకరించారు.దాదాపు 30 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీలో కొనసాగుతూ ప్రజల సమస్యల కోసం పోరాడిన దామోదర్, ఇటీవల లొంగుబాటు అనంతరం సాధారణ జీవితాన్ని ఎంచుకున్నారు. స్వగ్రామానికి ఆయన రాకతో గ్రామంలో ప్రత్యేక వాతావరణం నెలకొంది. ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆయనను ఆత్మీయంగా స్వాగతించారు.ఈ సందర్భంగా దామోదర్ తన ఉద్యమ సహచరిగా భార్య సబితా ఎన్కౌంటర్లో మృతి చెందిన నేపథ్యంలో, ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో ఆమె స్మారక స్తూపం వద్దకు వెళ్లి నివాళులు జోహార్లు అర్పించారు. భావోద్వేగానికి లోనైన ఆయన, గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రజలు ప్రజా సంఘాల నాయకులతో దామోదర్ మాట్లాడుతూ, "ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాడాలనే ఉద్దేశంతోనే జనజీవన స్రవంతి లోకి వచ్చాను. ప్రజల అభిప్రాయాలు, వారి ఆలోచన విధానాన్ని గౌరవిస్తూ నిరంతరం చైతన్యం కల్పిస్తూ ముందుకు సాగుతాను" అని తెలిపారు.దామోదర్ రాకతో గ్రామంలో చైతన్యం పెరిగిందని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషించాలని గ్రామస్తులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.లొంగుబాటు అనంతరం ప్రజల్లోకి అడుగుపెట్టిన మాజీ మావోయిస్టు అగ్రనేతను కలిసిన కాంగ్రెస్ నాయకులు మావోయిస్టు పార్టీ అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అజ్ఞాతం వీడి లొంగుబాటు అనంతరం ప్రజల మధ్యకి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గురువారం ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా ప్రాంతీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, భవిష్యత్ రాజకీయ పరిణామాలపై చర్చించారు. దీర్ఘకాలం అండర్‌గ్రౌండ్ జీవితాన్ని గడిపిన దామోదర్ ఇప్పుడు ప్రజాక్షేత్రంలోకి రావడం రాజకీయంగా కీలక పరిణామంగా భావిస్తున్నారు.దామోదర్ ప్రజలతో కలిసిపోవడం, ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు కలవడం నేపథ్యంలో ఆయన భవిష్యత్ రాజకీయ అడుగులపై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులతో జరిగిన ఈ భేటీకి రాజకీయ ప్రాధాన్యత పెరిగింది. ఇక ముందు దామోదర్ రాజకీయంగా ఏ దిశగా ముందుకు సాగుతారన్నది స్థానికంగా ఉత్కంఠ రేపుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమాట రఘు. నాయకులు గంపల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు

- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )**నర్సంపే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు.ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీ మరిచి గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న కూడా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అన్నారు వారు ఇచ్చిన హామీలలో ముఖ్యమైనవి ఆర్టీసీ కార్మికుల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారి యొక్క ప్రధానమైన డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఇది అతి ముఖ్యమైన డిమాండ్. ఆర్టీసీని ప్రభుత్వ శాఖలో విలీనం చేసి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతోంది.వేతన సవరణ (పి ఆర్ సి ) అమలు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.యూనియన్ల పునరుద్ధరణ గుర్తింపు ఎన్నికలు కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు,కుంభం కోమల్ రెడ్డి, మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు జూలూరి మనీష్‌గౌడ్, కొంకేస విగ్నేష్‌గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, ఆడెపు చందు,తప్పెట్ల సతీ ష్, చిలువేరు అన్వేష్,వేల్పుగొండ సుమన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల అభివృద్ధి

- గురుకులంలో ప్రతిభావంతుల సన్మానం
- 90% పైగా మార్కులతో మెరిసిన విద్యార్థినులు
- జేఈఈ మెయిన్స్ లో 10 మంది క్వాలిఫై







**పర్వతగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )**మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల, జమలాపురంలో సంక్షేమ వారోత్సవాల సందర్భంగా గురువారం తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ జీ. నరసింగం, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నరసింగం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల ఉద్దేశాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థినులు సాధించిన ఉత్తీర్ణతపై అభినందనలు తెలియజేస్తూ, ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా వచ్చిన ఫలితాలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఏ. శైలజా రాణి మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్, జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ముందంజలో ఉన్నారని తెలిపారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇంటర్ లో 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థినులు, అలాగే 5 నుంచి 9వ తరగతులలో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి సన్మానించారు. అదేవిధంగా జేఈఈ మెయిన్స్ లో కళాశాల నుంచి 10 మంది విద్యార్థులు అర్హత సాధించారు. త్రిష 80%, అక్షిత 78%, శిరీష 75%, చైతన్య 66% మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**



పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్డీఓలు, తహసీల్దార్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 78 శాతం పురోగతి నమోదైందని, దీన్ని త్వరితగతిన 100 శాతానికి చేర్చాలని సూచించారు. అన్మ్యాప్డ్ ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా వృద్ధులు, మారిన ఓటర్లు మరణించిన వారి వివరాలను సరైన విధంగా సవరణ చేయాలన్నారు. కొత్తగా ఓటర్లను చేర్చడం, తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బీఎల్వోలు తమ పరిధిలో ఇంటింటి సందర్శనలు నిర్వహించి, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, పేర్లలో ఉన్న తప్పులను సరి చేయాలని తెలిపారు. ముఖ్యంగా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉన్న డేటాను సమగ్రంగా సమీక్షించాలన్నారు. పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. డేటా ఖచ్చితత్వం కోసం పుట్టిన తేదీ, వయసు వంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, పునరావృత పేర్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి, జిల్లాలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై భారత ఎన్నికల సంఘం ఇచ్చిన నియమనిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. మ్యాపింగ్ చేయని ఓటర్లను నిర్దిష్ట సమూహాలుగా వర్గీకరించాలని, మరణించిన, శాశ్వతంగా తరలి వెళ్లిన ఓటర్లను ఫారం–7 తొలగింపు కింద తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అన్ని వార్డులలో, మున్సిపల్ కార్యాలయాలు, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీఏ కార్యాలయాలు, కలెక్టరేట్ సేవా కేంద్రాలు, కళాశాలల్లో ప్రత్యేక మ్యాపింగ్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వర్గీకరణకు ముందు తాళం వేసిన ఇళ్లను మూడు సార్లు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. నిర్దిష్ట సమయ స్లాట్‌లతో మ్యాపింగ్ కార్యకలాపాల కోసం గ్రామ సభలను ఉపయోగించుకోవాలని, గిరిజన నివాస ప్రాంతాలు, తండాల్లో రోల్–వాకింగ్ పద్ధతిని అమలు చేయాలన్నారు. ప్రజా సంబంధాల ధృవీకరణ కోసం అంగన్‌వాడీ, పాఠశాల రికార్డులను ఉపయోగించాలని, వివాహిత మహిళా ఓటర్లకు సహాయం చేయడానికి స్వయం సహాయక బృందాలను సమీకరించాలన్నారు. డేటా నిర్వహణ, పర్యవేక్షణ కోసం కలెక్టరేట్ లో రోజువారీ డాష్ బోర్డ్‌ను నిర్వహించాలని, బీఎల్ఓ ల వారీగా మ్యాప్ చేయని ఓటర్ల జాబితాలను జారీ చేయాలన్నారు. ప్రతి షెడ్యూల్డ్ గ్రామ సభలో 20 నిమిషాల ప్రత్యేక మ్యాపింగ్ సమయాన్ని కేటాయించాలని, ఆ గ్రామానికి చెందిన 2002 ఓటర్ల జాబితాను ముద్రించి, ప్రజలు చదువుకోవడానికి వీలుగా నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. తండాలు, గిరిజన నివాస ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సేకరణలో భాగంగా రోల్–వాకింగ్ చేసి, బిఎల్ఓ, అంగన్‌వాడీ కార్యకర్త లేదా ఆశా కార్యకర్తతో కలిసి, ఆ పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన 2002 ఓటర్ల జాబితా ముద్రిత ప్రతిని పట్టుకొని, "మ్యాపింగ్ రిజిస్టర్" ద్వారా మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏప్రిల్–మే నెలల్లో జరిగే తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలను మ్యాపింగ్ టచ్ పాయింట్‌లుగా ఉపయోగించాలని, వారి తల్లిదండ్రుల ద్వారా 18–21 సంవత్సరాల వయసు గల మొదటి సారి ఓటు వేసే ఓటరు వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవాలని, ప్రతి ఇంటికి సంబంధించిన తల్లిదండ్రులు–పిల్లల సంబంధాలను కలిగి ఉండే అంగన్‌వాడీ రిజిస్టర్లను, తదుపరి బీఎల్ఓ సందర్శనకు ముందు సూపర్‌వైజర్ మ్యాప్ చేయని జాబితాలతో సరిపోల్చి చూడాలన్నారు. ప్రతి మ్యాపింగ్ నమోదుతో పాటు, ఓటరు సంతకం చేసిన సహాయక సంబంధ ప్రకటన జత చేయాలని, దీనిని రుజువుగా బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీ రాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, అన్ని మండలాల తహసీల్దార్లు, తొర్రూరు, సిద్దిపేట తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల వెల్ది గ్రామము ఐక్యతకు నిదర్శనం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి)** గాయపడిన మహిళకు రూ.లక్ష ఆర్థిక సాయంఅండగా నిలిచిన గ్రామస్తులుమన ఊరు ఒక కుటుంబం అని మరోసారి నిరూపణరఘునాథపల్లి,ఏప్రిల్ 23 రఘునాథపల్లి మండలం లోని వెల్ది గ్రామం పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది అక్కడి ప్రజల మధ్య ఉన్న ఆప్యాయత, ఐక్యత. కష్టకాలంలో ఎవరూ ఒంటరిగా ఉండకుండా, ఒక కుటుంబంలా కలిసి నిలబడటం ఈగ్రామం ప్రత్యేకత. తాజాగా మరోసారి అదే ఐక్యతను వెల్ది ప్రజలు చూపించారు.కొన్ని రోజుల క్రితం గ్రామానికి చెందిన అల్ల మధు తల్లి ఆళ్ల రేణుక కోతులను కొట్టె క్రమంలో ఇంటిపై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆమె వెన్నుపూస విరగడంతో చికిత్స కోసం భారీ ఖర్చులు అవసరమయ్యాయి. ఆర్థికంగా సాధారణ స్థితిలో ఉన్న కుటుంబం ఈఖర్చులను భరించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గ్రామస్తులు స్పందించి, గ్రామ వాట్సాప్ ద్వారా తమ వంతు సహాయంగా ముందుకు వచ్చారు.గ్రామంలో ఉన్న పెద్దలు, యువకులు కలిసి విరాళాలు సేకరించి మొత్తం రూ.1,05,850 (ఒక లక్ష అయిదు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు ) నగదును ఆళ్ల రేణుక కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మన ఊరిలో ఎవరికి కష్టం వచ్చినా అది అందరి సమస్యే అని తెలిపారు. వెల్ది గ్రామం ప్రజల ఈసహాయస్ఫూర్తి, ఐక్యత ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నం






**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** నర్సంపేట ఆర్టీసీ డిపో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం గత రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరసన ప్రదర్శన ఒక్కసారిగా నర్సంపేట డిపో వద్ద హింసాత్మకంగా మారింది. ఆర్టీసీ యాజమాన్యం అధికారుల మొండి వైఖరిని నిరసిస్తూ నర్సంపేట డిపోకు చెందిన భోలే శంకర్ గౌడ్ అనే ఆర్టీసీ డ్రైవర్ అం దరు చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు ఆట్టించుకోవడం కలకలం రేపింది. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం నర్సంపేట డిపో కార్మికులు సమ్మె చేపట్టారు నర్సంపేట డిపో గేటు ముందు భారీ ధర్నా ఏర్పాటు చేశారు నిరసన ఊరెత్తుతున్న సమయంలో తీవ్ర మనస్థాపానికి గురైన డ్రైవర్ శంకర్ గౌడ్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు క్షణాల్లో మంటలు చెలరేగడంతో తోటి కార్మికులు వెంటనే సిబ్బం ది మంటలను ఆర్పిసి బాధితుడుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో శంకర్ గౌడ్ కు దాదాపు 90% గాయాలయ్యాయయి తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని శంకర్ గౌడ్ ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆందోళన చేపట్టారు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డౌన్ డౌన్, ప్రభుత్వ వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## విద్యార్థులు వేసేవిలో బయట తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ప్రతిరోజు ఆహారంలో పోషక విలువలు ఐరన్ పోషక పదార్థాలు ఉన్న పదార్థాలను తీసుకోవాలి
- గురుకులాన్ని సందర్శించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి



**రాయపర్తి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లోభాగంగా వెల్ఫేర్ వీక్ డే ఫోర్ లో భాగంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో ఐరన్ పోషకాలుకు సంబంధించిన ఆరు పదార్థాల గురించి వివరించారు. వేసవికాలంలో విద్యార్థులు బయట తిరగకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. గురుకులం కు సంబంధించిన మైండ్ స్పార్క్ ఆప్ యొక్క ఉపయోగాలను గురించి వివరించారు ప్రతి విద్యార్థి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు అనంతరం ఐదు నుండి 9వ తరగతి లలో ప్రధమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి

- వారి ఆత్మహత్యలను ఆపాలి
- ఆత్మహత్యాయత్నం చేసుకున్న డ్రైవర్ శంకర్ కు ప్రభుత్వమే వైద్య సదుపాయం అందించాలి

**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**



నర్సంపేట ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేయడం జరుగుచున్నది. రెండవ రోజు సమ్మె సందర్భంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయ టం కొరకు రాష్ట్ర ప్రభుత్వం టెంపర్ వరి డ్రైవర్లను తీసుకువచ్చి బస్సులు నడిపించడం జరుగుచున్నది.ఆర్టీసీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను నిరసిస్తూ నర్సంపేట బస్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండగా ఆర్టీసీ డ్రైవర్ శంకర్ పరిస్థితిని తెలుసుకోవడం కోసం నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పటల్ ని సందర్శించిన ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం.డ్రైవర్ శంకర్ పరిస్థితి సుమారుగా 70% కాలిపోయి విషమించటంతో హైదరాబాదు కు రిఫర్ చేసిన డాక్టర్లు.శంకర్ ని రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతతో మెరుగైన వైద్య సౌకర్యంలు అందించాలని కోరుతున్నాము.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పరిస్థితి గమనించి వారి డిమాండ్స్ ను పరిష్కరించి ఆర్టీసీ కార్మికుల సమ్మెను విరమింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు

- సిఐ. వెంకటేశ్వర్లు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాక్యాలు పోస్టులు పెట్టడం చట్టరీత్య నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మతం, వర్గాలపై ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు, పోస్టులు లేదా సందేశాలు పంపడం చట్టరీత్యా నేరమని మహాదేవపూర్ పోలీసులు హెచ్చరించారు.సోషల్ మీడియాలో బాధ్యతా రాహిత్యంగా తప్పుడు ప్రచారం చేయడం, అసత్య సమాచారం పంచుకోవడం లేదా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సమాజంలో అశాంతి, విద్వేషాలకు దారి తీస్తుందని అన్నారు. సోషల్ మీడియాను ఉపయోగించే ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని, నిర్ధారణ లేని సమాచారం లేదా వివాదాస్పద వ్యాఖ్యలను పంచుకోవద్దని సూచించారు.సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ చట్టాలను గౌరవించి సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం

- ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఆర్టీసీ కార్మికులు ఎవరు ఆత్మ హత్యలకు పాల్పడవద్దు
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్





**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలో ఆర్టీసీ డిపోలో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తమ డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున సమ్మె చేపడుతున్న క్రమంలో శంకర్గౌడ్ అనే డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడం మరి దారుణమని ఈ ఆత్మహత్య కు కారణమైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులకు సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఆర్ టి సి జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపుమేరకు నర్సంపేటలో ఈనెల 22 నుండి పెద్ద ఎత్తున సమ్మె ఆందోళన చేపట్టారు. ఈ సమ్మె చేపడుతున్న క్రమంలో రెండో రోజు 23న సమ్మె లో భాగంగా బోళా శంకర్ గౌడ్ అనే డ్రైవర్ తమ డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మనోవేదనకు గురై తనపై పెట్రోల్ పోసుకొని వంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్ టి సి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్ టి సి డిపో ముందు డ్రైవర్ శంకర్ గౌడ్ చేసుకున్న ఆత్మహత్య యత్నానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఆర్ టి సి కార్మికులు ఎవరు ఆత్మహత్య ప్రయత్నం చేయవద్దని చేతుల జోడించి వేడుకొంటున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టింపులకు పోయి ఆర్టీసీ కార్మికుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా నర్సంపేట,దుగ్గొండి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన





**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కజొన్న పంటకొనుగోలు మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదు,మక్కాజొన్నా రైతులను రోడ్లపైన వదిలేశారు. రైతు నిలదీస్తారని చెప్పి కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, మండలానికి ఒక సెంటర్ మాత్రమే ప్రారంభిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిస్తూ నిప్పుల మీద నీళ్లు చల్లినట్టు ప్రయత్నం చేశారు ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు దరా చెల్లిస్తామని చెప్పగానే ప్రైవేటు ట్రేడర్స్ వారు కూడా ధర పెంచుతారూ అనుకున్నది, ఇప్పుడు రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా చిల్లర ప్రయత్నాలు చేస్తుంది. కొనుగోలు విషయంలో ఎన్నిటన్నులు కొనుగోలు చేశారో దిగుబడి ఎన్ని లక్షల టన్నులు వస్తుందో, ప్రభుత్వానికి ఇప్పటికీ అంచనా లేదు, కొనుగోలు చేసినటువంటి పంటను ఎక్కడ గోదాములలో ఉంచుతారు కూడా తెలియడం లేదు.మొక్కజొన్న కొనుగోలు మీద రాష్ట్ర ప్రభుత్వము ,రేవంత్ రెడ్డి జీవో ఈ నిమిషానికి విడుదల చేయలేదు.ఈ జిల్లా మంత్రులైన సీతక్క కొండ సురేఖ,జీవో విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారు కొనుగోలు విషయంలో మీ ఉద్దేశం ఏమిటి అంటే రైతులను ముంచడమే రైతుల తిరగబడితే మీరు ప్రజలలో తిరగలేరు కొనుగోలు కేంద్రాలు మీరు ప్రారంభించి నెలరోజులు అవుతుంది.గిరిజన మహిళ రైతులు , దళిత రైతులు బలహీనవర్గాలు, నెలరోజుల నుండి 45డిగ్రీల ఎండలో మాడిపోతున్నారు సిగ్గు అనిపిస్తే లేదా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ మీ పనితీరు మార్చుకోండి, మార్క్ఫెడ్ అధికారులారా మొక్క జొన్న పంటను కొనుగోలు చేస్తే చేస్తామని చెప్పాలే లేదా చేయమని చెప్పాలే ఎకరానికి 26 కింటల్లోపే మొక్కజొన్న పంట కొనుగోలు చేస్తారంట నర్సంపేట నియోజకవర్గం లో వరంగల్ జిల్లాలో సారవంతమైన భూములలో 45 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.26 క్వింటాళ్లు మీరు కొంటే మిగతా 19 వింటాలు కాంగ్రెస్ పార్టీ , ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి మీరే కొనాలి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడు సోయి ఉండాలి కదా 45 డిగ్రీల ఎండలో రైతులను రోడ్డుపైకి లాగినారు నెలరోజులుగా మొక్కజొన్న రైతును ఇబ్బంది పెడుతున్నారు.ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుకు అందుబాటులో కాంటాలు ఉన్నాయి, ప్రతి మండలానికి ఆరు ఏడు చోట్ల కాంటాలు పెట్టించాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి కాంట్రాక్టులు, కమిషన్లు, బిల్లులలో కలిసిపోతున్నారు. కాంట్రాక్టు పనుల మీద ఉన్నటువంటి సోయి రైతంగం పండించే పంటల మీద ఎందుకు లేదు నర్సంపేట నియోజకవర్గం లో మీరు చెప్పిన ప్రకటన ప్రకారమే 85000 వేల పంట మొక్కజొన్న ఉంది అత్యధిక మొక్కజొన్న పంట తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోనే ఉంది పంటకు సంబంధించిన గోదాములను గుర్తించే సోయలేదు కాంగ్రెస్ ప్రభుత్వంనికి నియోజకవర్గ ప్రతి మండలంలో పదివేల మెట్రో టన్నుల గోదాములు కట్టించాము కెసిఆర్ గారి ప్రభుత్వంలో అధికారుల సోయలేదా రాష్ట్రంలో ఏక్కడ లేని విధంగా నర్సంపేట నియోజకవర్గం లో లక్ష మెట్రిక్ టన్నుల గోదాము లు ఉన్నవి గోదాముల పైన సమీక్ష లేదు, మొక్కజొన్న రైతులు ఎక్కడికి అక్కడ నెల రోజుల నుండి ఎదురు చూస్తూ ఉంటే ఎందుకు సోయి లేదు ఆలోచన చేయాలి రైతుల కూడా మొక్కజొన్న పంటను 2400 రూపాయలకు ప్రభుత్వమే కొనాలి దొంతి మాధవ రెడ్డి పేజి నెంబర్ 8లో ఎన్నికల మేనిఫెస్టో లో మొక్కజొన్న పంటకు 270 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు మీకు సోయన్నదా బోనస్ ఎగ్గొట్టారు కనీసం 2400 రూపాయల మద్ద ధర దిక్కు లేదు బయట 1700 నుండి 1800 మధ్య రేటు ఉన్నది ప్రతి ఒక్క మొక్కజొన్న రైతు 600, 700 రూపాయలు నష్టపోతున్నారు.నర్సంపేట నియోజకవర్గం లో 90 వేల మొక్కజొన్న పంట ఉంటే 360000 టన్నుల మొక్కజొన్న పంట నర్సంపేట నియోజకవర్గం లో దిగుబడి వస్తున్నది.రైతులు ప్రైవేట్ కు అమ్ముకున్న కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే బాధ్యత వహించాలిక్వింటాకు 12 వేల రూపాయలు మొక్కజొన్న రైతులు నష్టపోతున్నారు ,రైతులకు చెల్లించాలి.మండలానికి ఒక్క మొక్కజొన్నకొనుగోలు కేంద్రం సెంటర్ పెట్టడానికి సిగ్గనిపియ్యాలి ఆనాడు నేను శాసనసభ్యుడు ఉన్నప్పుడు నలభై రెండు సెంటర్లు మొక్కజొన్న కేంద్రాలకు కేవలం నర్సంపేట నియోజకవర్గం లో పెట్టి కొనుగోలు చేసి ప్రతి క్వింటాకు మద్దతు ధర అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఎస్ఎస్ స్టేట్ డైరెక్టర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్, నర్సంపేట దుగ్గొండి నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు ,జిల్లా నాయకులు ,నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ లు, మాజీ జెడ్పిటిసిలు, మండల పార్టీ నాయకులు, పార్టీ బాధ్యులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్స్ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మత్తు మాదక ద్రవ్యాలకు, బాల్య వివాహాలకు చెక్

- యువత ముందుకు రావాలి



**ఏటూరునాగారం, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** మత్తు మాదక ద్రవ్యాల వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, బాల్య వివాహాలు కుటుంబ వ్యవస్థనే దెబ్బతీస్తాయని అధికారులు హెచ్చరించారు. ఈ రెండు సామాజిక సమస్యల నిర్మూలన కోసం ప్రజలు ఉద్యమంలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక .99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్. స్పోర్ట్స్ (బాయ్స్), జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు మత్తు మాదక ద్రవ్యాల నిషేధం, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి సి పి యూ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారిణి ఈపీ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ, రాష్ట్ర మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) సూచనల మేరకు ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. డ్రగ్స్ వలన వ్యక్తి మాత్రమే కాదు, కుటుంబం, సమాజం కూడా నష్టపోతుందని, ఇవి ఆనందం కాదు ప్రాణాంతకమని హెచ్చరించారు.యువత క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవరుచుకోవాలని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు అనవసర వ్యాపకాలపై దృష్టి పెట్టకుండా కొత్త విషయాలను నేర్చుకోవాలని, బయట తిరగకుండా వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోషణ పఖ్వాడా సందర్భంగా పోషకాహార ప్రాధాన్యతను కూడా వివరించారు.ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ మాట్లాడుతూ, “బాల్య వివాహం బ్రతుకు ఆగం” కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలకు పాల్పడినా, సహకరించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 / 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎన్. స్వప్న మాట్లాడుతూ, బాలల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. “బేటీ బచావో – బేటీ పడావో” కార్యక్రమం లక్ష్యాలను వివరిస్తూ బాలికల విద్య, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.చివరగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చుక్కలు చూస్తున్న మక్క రైతులు

- రైతులకు మద్దతుగా హైవే రోడ్డుపై ధర్నా నిర్వహించిన బి ఆర్ ఎస్



**నల్లబెల్లి,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి ):** ప్రజాపాలన పేరుతో రైతులను తీవ్రంగా నష్టపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో కలిసి గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో వరంగల్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంపై అవగాహన లేని ప్రభుత్వ పాలన వల్లే మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 35 వేల బస్తాలు తరలింపుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, లారీలు సమకూర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గత ఇరవై రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరుగుతూ మానసిక, ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.ఎకరాకు కేవలం 25 క్వింటాళ్ల పంటనే కొనుగోలు చేసి, మిగిలిన సరుకును రైతులు దళారులకు అమ్ముకునేలా ప్రభుత్వం నెట్టేస్తోందని విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన ఇదేనా రైతు సంక్షేమం అంటూ ప్రశ్నించారు. వ్యవసాయ రంగంపై అనుభవం లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే ఈ పరిస్థితికి కారణమని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ హయాం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల నుంచి మద్దతు ధర వరకు అన్ని సౌకర్యాలు కల్పించారని గుర్తు చే శారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయకపోతే, రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమాలను మరింత ఉధృతం చే స్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లోమాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళిదర్, మాజీ ఎంపీపీ కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగ చారి,మామిళ్ళ మోహన్ రెడ్డి, మరి యు అన్ని గ్రామ ల పార్టీ అధ్యక్షులు నా యకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం





**వర్ధన్నపేట ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, టెంపుల్ చైర్మన్ కమ్మగౌని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, చెన్నారం, రామోజీ కుమ్మరిగూడెం, ల్యాబర్తి, బండౌతాపురం, రామవరం గ్రామాలలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మార్కెట్ డీపీఎం దాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు పంటలు అమ్ముకోవాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైనా నిర్లక్ష్యం జరిగితే లేదా సమస్యలు ఎదురైతే వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, సీసీ అనిత, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమిల దేవి, చెన్నారం సర్పంచ్ సింధం లలిత లక్ష్మీనారాయణ, ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగా రాజు, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్, రామోజీ కుమ్మరిగూడెం సర్పంచ్ భూక్యా సుశీల శంకర్, రామవరం సర్పంచ్ మీనా, భూక్యా మల్లు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా తిరుపతి, బర్ల సహదేవ్, బర్ల సతీష్, కర్ర ప్రశాంత్ రెడ్డి, గజ్జెల సోమనర్సయ్య, ఎండీ జే లిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభా పాటవం

- టాపర్లను సన్మానించిన మండల తహసీల్దార్ అబిద్ అలీ





**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరుప్రతిష్టలు తీసుకువచ్చారు. 2025-2026 విద్యా సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసీల్దార్ అబిద్ అలీ విద్యార్థులను అభినందించారు.

**చదువే ఉన్నత శిఖరాలకు వారధి: తహసీల్దార్** ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన చదువు ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోగలరని, తల్లిదండ్రుల మరియు గ్రామం యొక్క గౌరవాన్ని కాపాడాలని ఆయన ఆకాంక్షించారు.

**పోటీ ప్రపంచంలో అప్రమత్తత అవసరం: ప్రిన్సిపాల్** కళాశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇదే ఉత్సాహాన్ని పై చదువుల్లోనూ కొనసాగించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో నిరంతర అప్రమత్తత, గురువుల పట్ల గౌరవం కలిగి ఉంటేనే విజయం సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ఎంపీసీ విభాగం (ప్రథమ సంవత్సరం)మెండే వినయ్ (458/470)భూక్య నవీన్ (455/470)మన్నం స్రవంతి (437/470)బైపీసీ విభాగం (ప్రథమ సంవత్సరం)సోమ లక్ష్మీ గణేష్ (422/440)లింగాల సాత్విక్ (329/440)బండి అఖిల (292/440)ఎంపీసీ విభాగం (ద్వితీయ సంవత్సరం)గంధం హాసిని (971/1000)మహమ్మద్ ఫరూక్లీ ఖాదీర్ (918/1000)దేవులపల్లి రంజిత్ (845/1000)బైపిసి విభాగం (ద్వితీయ సంవత్సరం)యుద్ధమారి అంజని (934/1000)లక్క అంజలి (876/1000)కూసా అనూష (873/1000) సీఈసీ విభాగం (ద్వితీయ సంవత్సరం)జన్ను పూజిత (806/1000)వాంకుడోత్ శ్రీవిద్య (636/1000)బి. వైష్ణవి (577/1000) లు మంచి మార్కులు సాధించి విద్యా రంగంలో వారి పేరును చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రషీద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు,మండలంలోని వివిధ గ్రామాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం హర్షనీయం



**నల్లబెల్లి ,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్య సామాజిక వర్గ కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ప్రభుత్వం ఇకనుండి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన నిర్ణయం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్య వైశ్యులు వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎదురు చూస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు వాసవి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటన విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఆర్యవైశ్య మహాసభ అధినాయకులకు రాష్ట్ర మంత్రివర్గానికి ఆయన పేరుపేరునా నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైకోర్టు తీర్పుతో రేవంత్ సర్కారుకు చెంపపెట్టు: అరూరి



**వర్ధన్నపేట ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా నిలిచి లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను “అపర భగీరథుడు”గా అభివర్ణిస్తూ, రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు.ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కూలిన విషయాన్ని కారణంగా చూపిస్తూ కావాలని నీటిని నిల్వ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఇది ఇసుక మాఫియాను ప్రోత్సహించే చర్యగా మారిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, సమయానికి ఎరువులు, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి పథకాల ద్వారా సబ్బండ వర్గాల అభ్యున్నతి సాధించారని పేర్కొన్నారు. వేసవిలో కూడా కాళేశ్వరం ద్వారా చెరువులను నింపి రైతులకు తోడ్పాటునందించిన నాయకుడిగా కేసీఆర్‌ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మాజీ చైర్మన్ వనం రెడ్డి, కౌన్సిలర్లు గుజ్జ వీరన్న, తిరుపతి సురేష్, బానోత్ నవీన్, తుమ్మల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పూజారి రఘు, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, కొండేటి సంపత్, కంజార్ల రవీందర్, మార్థ సారంగపాణి, వేరేష్, ముత్యాలు, గుడ్ల సుభాష్, కొండేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి** టేకుమట్ల మండలం బుర్నపల్లి గ్రామంలో శివకృష్ణ – మను శ్రీ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరుల కు చిరు కానుక అందించి ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి.వారి వెంట మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం చేసిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 23** గణపురం మండలంలోని బస్వరాజపల్లి,జంగుపల్లి,ధర్మారావు పేట,నగరంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు ఈ కేంద్రాల ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభిస్తాయని, మధ్యవర్తుల సమస్యలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు తక్షణ చెల్లింపులు, రవాణా సౌకర్యాలు వంటి అనేక ప్రయోజనాలు అందుతాయని వివరించారు.భూపాలపల్లి నియోజకవర్గం లోనీ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎటువంటి కోతలు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీఎస్ జేయు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా జోడు ప్రదీప్




**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 23** ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా వారి జాతీయ కార్యవర్గ సమావేశం అనంతరం టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షు,కార్యదర్శులు పురుషోత్తం నారగోని, తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జోడు ప్రదీప్ ముదిరాజ్ ని టీఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా ప్రకటించడం జరిగింది. అనంతరం ప్రదీప్ ముదిరాజ్ ఇన్చార్జిగా ప్రకటించిన సందర్భంగా టీఎస్ జె యు కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ స్టేట్ సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో 'పోషణ పక్వాడ'




**ఖానాపురం / ఏప్రిల్: 23 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం మంగళ వారి పేటలో గురువారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న పోషకార విశిష్టత, చిన్నారులకు ప్రాథమిక దశలో విజ్ఞాన పరికరాలతో అందజేసే బోధన తీరును టీచర్లు కృష్ణవేణి, అరుణ సమగ్రంగా వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 1 చిన్నారికి అన్నప్రాసన, 3 చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి,పిఎస్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి, సెక్టార్ సూపర్వైజర్ రమ, షేర్ ఎన్జీవో ప్రభాకర్ తదితరులున్నారు.

## మచ్చాపూర్ జీకే గుంపును సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ

- **- గుత్తికోయ ప్రజల సమస్యలపై స్పందించిన ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండల పరిధిలోని మచ్చాపూర్ జీకే గుంపును సందర్శించి అక్కడ నివసిస్తున్న గుత్తికోయ గిరిజనులతో గురువారం ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా గిరిజనులు తమ సమస్యలను ఎస్పీకి వివరించారు.అటవీ ప్రాంతంలో నివసిస్తున్నందున వర్షాకాలంలో వాగు పొంగి పొర్లడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. అందువల్ల వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే తాగునీరు,విద్యుత్ సౌకర్యం,మెరుగైన రహదారులు వంటి ప్రాథమిక అవసరాలపై కూడా తమ సమస్యలను ఎస్పీకి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ గుత్తికోయ గిరిజనులతో మాట్లాడుతూ.. వారి సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.రహదారులు, విద్యుత్,తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే అడవుల్లో చెట్లను నరకరాదని,ఇతర రాష్ట్రాలు ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ లేదా ఇతర ప్రాంతాల నుండి కొత్త వ్యక్తులను గుంపులోకి ఆహ్వానించవద్దని సూచించారు.ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావం తగ్గుముఖం పట్టిందని పూర్తిగా నిర్మూలమైందని,గిరిజనుల పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, పాఠశాల స్థాయిలో ఎలాంటి డ్రాపవుట్లు ఉండకూడదని సూచించారు.విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని,గిరిజనుల అభ్యున్నతికి పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకువెళ్లే విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎస్పీ గుత్తికోయ గిరిజనులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ పస్రదయాకర్,సిఐ శంకర్,ఎస్సై పస్ర తాజుద్దీన్, ఎస్సై అంజనేయులు, గుత్తికోయలు,సర్పంచ్ జంపాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి సంకల్ప శక్తి మనందరికి మార్గదర్శకం కావాలి

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** నిరంతర ప్రయత్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సుసాధ్యం చేయొచ్చని చూపిన మహనీయుడు భగీరధుడు అని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి వేడుకకు హాజరై భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తరాలు మారిన భగీరధుడు సాధించిన విజయం స్ఫూర్తి అని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని భగీరధుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషమనిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారిని, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఉప్పర సగర సంగం జిల్లా అధ్యక్షులు చంద్ర మౌళి, మహిళా సంగం జిల్లా అధ్యక్షరాలు సత్యవతి, గౌడ సంగం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, గౌడ, ఉప్పర, వివిధ కులాల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ నర్సంపేట బస్టాండ్ లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా సంఘటన జరిగిన తీరును పోలీస్ కమిషనర్ సంబందించిన పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్, నర్సంపేట ఏసీపీలు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్,సిఐ లు శ్రీనివాస్, సాయి రమణ, దుగ్గొండి ఎస్.ఐ రణధీర్ వున్నారు.

## చెప్పులు లేని నడక..బీజేపీ గెలుపు కోసమే ఈ దీక్ష..!

- **-పార్టీ కోసం కఠిన దీక్ష చేస్తున్న జక్క చేరాలు యాదవ్‌ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్**



**సంగెం, ఏప్రిల్23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే వరకు పాదరక్షలు ధరించనని భీష్మ ప్రతిజ్ఞ చేసిన వరంగల్ జిల్లా గొర్ల కాపరుల సంఘం మాజీ కన్వీనర్ జక్క చేరాలు యాదవ్ యాదవ్ నిర్ణయం పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని చాటుతుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అన్నారు.గురువారం రోజున వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ పిలుపు మేరకు,బీజేపీ సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో జక్క చేరాలు యాదవ్ జిల్లా అధ్యక్షులను కలిశారు.ఈ సందర్భంగా చేరాలు యాదవ్ తీసుకున్న కఠిన నిర్ణయం గురించి తెలుసుకున్న గంటా రవికుమార్,ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గంటా రవికుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో మార్పు కోసం,బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ చేరాలు యాదవ్ వంటి కార్యకర్తలు చేస్తున్న త్యాగాలు పార్టీకి కొండంత బలాన్నిస్తాయని పేర్కొన్నారు.ఇలాంటి కార్యకర్తల క్రమశిక్షణ,పట్టుదలే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేయడానికి మార్గదర్శకమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ సత్య శారద

- విద్యార్థుల బోధన సామర్థ్యం స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్



**ఖానాపురం /ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ విభాగంలో గురువారం అశోక్ నగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు – ఉపాధ్యతుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పిల్లలకు నాణ్యమైన చదువుతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించే దిశగా గురుకులాల్లో కంప్లైంట్ బాక్స్లు ఏర్పాటు చేశామన్నారు. తద్వారా పిల్లల సమస్యలు పరిష్కరించే దిశగా కమిటీలను కూడా ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల లో హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వచ్చే విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి వారు ప్రతి వారం పాఠశాలను సందర్శించి విద్యాపరమైన విషయాలను, భోజన సదుపాయాలను, మౌలికపరమైన అంశాలను క్రోడీకరించి, వాటిపై చర్చించి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పెద్దలను గౌరవించాలని, మొబైల్స్ కు బానిసగా కాకూడదని, చిన్న చిన్న విషయాలకు కృంగిపోకూడదని, అవగాహన కోసం ప్రతి పాఠశాలలో స్ఫూర్తి ప్రోగ్రాం ద్వారా మోటివేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఆస్తిపాస్తుల కంటే జ్ఞానాన్ని అందించాలని తద్వారా వారు వ్యక్తిగతంగా రాణించడమే కాకుండా కుటుంబానికి, దేశానికి ఉపయోగపడతా రని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించి వాటి భావాలను తెలపాల్సిందిగా వారి బోధన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పలు సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి క్లాసు లో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో డిబిసిడబ్ల్యూవో పుష్పలత, అడిషనల్ డిఆర్డిఓ రేణుక, పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద ర్, డైరెక్టర్ దామోదర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనూష, సాయిలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రియల్ హీరో..లోహిత సర్పంచ్ బొమ్మరి నగేష్ చొరవ అమోఘం..!

- లోహిత-చెన్నారం రోడ్డు క్లియర్..
- వాహనదారులకు తప్పిన ముప్పు..ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు





**సంగెం,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** ప్రజల కష్టాల్లో తోడుంటానని,ఏ సమస్య వచ్చినా ముందుంటానని లోహిత గ్రామ సర్పంచ్ బొమ్మరి నగేష్ మరోసారి నిరూపించుకున్నారు.గాలి దుమారం, వర్షాల కారణంగా లోహిత నుండి చెన్నారం వెళ్లే దారిలో చెట్లు విరిగిపడి రాకపోకలు స్తంభించిన వేళ,ఆయన చూపిన చొరవ పై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.వర్షాల ధాటికి భారీ వృక్షాలు నడిరోడ్డు పై విరిగిపడటంతో వాహనదారులు కిలోమీటర్ల మేర నిలిచిపోయారు.ఈ సమాచారం తెలిసిన వెంటనే సర్పంచ్ బొమ్మరి నగేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అధికారుల కోసం వేచి చూడకుండా,తన సొంత చొరవతో వెంటనే జెసిబి యంత్రాన్ని ఏర్పాటు చేయించారు.వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా,స్వయంగా రోడ్డుపై నిలబడి భారీ కొమ్మలను పక్కకు తొలగించేలా పర్యవేక్షించారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అతి తక్కువ సమయంలోనే రహదారిని క్లియర్ చేయించి,వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. వర్షాల వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తక్షణమే స్పందించి అడ్డంకులను తొలగించామని బొమ్మరి నగేష్ తెలిపారు.అపద సమయంలో స్పందించి,ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకున్న సర్పంచ్ నగేష్ పనితీరును వాహనదారులు లోహిత గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు."మా సర్పంచ్ అంటే కేవలం కుర్చీలో కూర్చునే వారు కాదు,కష్టమొస్తే గ్రౌండ్ లెవల్‌లో పనిచేసే నాయకుడు" అంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఈనెల 27వ తారీకు బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి.

- రాష్ట్రంలో వ్యవసాయ రంగం బలోపేతానికి కృషి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది.
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 23.** గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ అధ్యక్షతన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూకేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు వంటి పథకాల ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చారని గుర్తు చేశారు..ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు పైన అనేక ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చెంపపెట్టు లాగా మారిందన్నారు... అబద్ధం తొందరగా ప్రచారం అయినా కూడా నిజం నిలకడ మీద తెలుస్తుంది అనడానికి కోర్టు తీర్పే నిదర్శనం అన్నారు కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసే దాకా కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలన్నారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ కౌన్సిలర్స్ మండల మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ మరియు బిఆర్ఎస్ పార్టీ పట్టణ వార్డ్ అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

## బి.ఏ కోర్సులకు తగ్గుతున్న ఆదరణ

- నిజానికి బి.ఏ చదువు, భవిష్యత్తుకు బలమైన పునాది
- డా. డి. మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్తె లంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, వరంగల్ (తూర్పు)



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** ప్రస్తుతం విద్యా రంగంలో సైన్స్ కోర్సులపై పెరుగుతున్న ఆసక్తి కారణంగా సామాజిక శాస్త్రాల ప్రాధాన్యత తగ్గుతున్న నేపథ్యంలో, బి.ఏ చదువు విలువను విద్యార్థులు గుర్తించాల్సిన అవసరం ఉందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. డి. మాధవి పేర్కొన్నారు. బి.ఏ కోర్సు కేవలం సాధారణ డిగ్రీ కాదని, ఇది విద్యార్థుల ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది వేస్తుందని ఆమె వివరించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి ఈ కోర్సులో చేరవచ్చని తెలిపారు. పొలిటికల్ సైన్స్, ఆర్థిక శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనోవిజ్ఞానం, సాహిత్యం వంటి అంశాలు సమాజంపై లోతైన అవగాహన కల్పిస్తాయని, సమస్యలను విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. అలాగే రచన, ప్రసంగం, చర్చల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. బి.ఏ పూర్తి చేసిన తరువాత సివిల్ సర్వీసులు, రాష్ట్ర స్థాయి ఉద్యోగాలు, బ్యాంకింగ్, మీడియా, బోధన వంటి రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉన్నత విద్యలో భాగంగా ఎం.ఏ, న్యాయశాస్త్రం, నిర్వహణ వంటి కోర్సులను అభ్యసించవచ్చని సూచించారు. ఇతర కోర్సులతో పోలిస్తే తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలిగే బి.ఏ కోర్సు ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉంటుందని, సరైన దిశలో కృషి చేస్తే స్థిరమైన భవిష్యత్తు సాధ్యమని డా. మాధవి తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**ఖానాపురం /ఏప్రిల్: 23 (ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం మంగళ వారి పేట బస్టాండ్ ఆవరణలో గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు ప్రారంభించారు. గ్రామస్థుల సౌకర్యం కోసం ప్రయాణ సమయంలో దాహం తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని , పరిశుభ్రతను పాటిస్తూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూషబోయిన రాజు, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

## భగీరథ జయంతి సందర్భంగా కలెక్టర్ నివాళులు



**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భగీరథుడు జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథుని చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. భగీరథుడు చేసిన త్యాగం, పట్టుదల సమాజానికి ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమానికి కుల సంఘాల పెద్దలు పాల్గొని వారి త్యాగాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జిల్లా అధికారులు కుల సంఘాల నాయకులు అభిమానులు పాల్గొని భగీరథుని సేవలను స్మరించుకున్నారు.

## వర్ధన్నపేటలో డయాలసిస్ సెంటర్‌కు ఆమోదం... రోగులకు పెద్ద ఊరట


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT
ORDER:


Total
//FORWARDED::BY ORDER//
SECTION OFFICER.

**వర్ధన్నపేట, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో 7 పడకలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు స్థానికంగానే చికిత్స అందుబాటులోకి రానుండటం విశేషం.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఇప్పటి వరకు డయాలసిస్ కోసం రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో సమయం, ఖర్చు రెండూ ఎక్కువయ్యేవి. కొత్తగా ఏర్పాటు కానున్న ఈ సెంటర్ వల్ల ఆ సమస్యలకు చెక్ పడనుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఉపశమనంగా మారనుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ డయాలసిస్ సెంటర్ ద్వారా రోగులకు సమయానుకూలంగా చికిత్స అందడంతో పాటు ప్రయాణ భారం తగ్గి, ఆరోగ్య పరిరక్షణ మెరుగుపడుతుందని వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.భవిష్యత్తులో కూడా వర్ధన్నపేట నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.ఈ ప్రకటనపై డయాలసిస్ రోగులు, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పోగ్రాస్ కార్డులు అందజేత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి



**లింగాల గణపురం, ఏప్రిల్, 23 ( ప్రజాజ్యోతి)** మండలంలోని కుందారం గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల లోనీ విద్యార్థిని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసిన ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసేవి సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎండలో ఆడనివ్వకుండా ఉదయం సాయంత్రం ఆడుకునే విధంగా చూసుకోవాలని బాయిలు కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనురాధ, వసుంధర, సంపూర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కు సన్మానం.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 23.** గురువారం రోజున జి.ఎం.ఆర్ వెంచర్ నందు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గిట్ల సంపత్ రెడ్డి, రాచమడుగు లక్ష్మణరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా 9 వ వార్డ్ కౌన్సిలర్ అప్పం కిషన్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జి.ఎం.ఆర్ వెంచర్ లోగల పలు సమస్యలపై చర్చించి , సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ శాలువాలు, బొకేలు పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ నాయకులు ,సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## మహిళ పై అఘాయిత్యం చేసి దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్



**టేకుమట్ల ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కుషీనగర్ జిల్లాకు చెందిన అమర్జిత్ సింగ్ (33)వరికోత యంత్ర డ్రైవర్‌గా పనిచేస్తూ వివిధ రాష్ట్రాలలో సంచరిస్తూఉండేవాడు ఈ నెల 18న జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు వచ్చి మద్యం సేవించిన అనంతరం, వైన్ షాప్ ముందు నిలిపి ఉంచిన ఒక మోటార్ సైకిల్‌ను దొంగిలించి,భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామం వైపు బయలుదేరాడు.అదే రోజు రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో రాఘవరెడ్డిపేట సెంటర్ వద్ద టేకుమట్ల గ్రామానికి వెళ్లేందుకు లిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్న ఒక మహిళను తన బండిపై ఎక్కించుకొని ఆరేపల్లి వైపు తీసుకెళ్లాడు.అక్కడ నిర్మానుష్య ప్రదేశంలో వాహనం ఆపి, ఆమెను చెట్ల పొదల్లోకి ఈడ్చుకెళ్లి భౌతిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి ప్రయత్నించగా, బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించిప రార య్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టగా బుధవారం సాయంత్రం చిట్యాల పరిధిలోని కైలాపూర్ సబ్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల సమయంలో పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుండి దొంగిలించిన మోటార్ కిల్‌తో పాటు బాధితురాలి వస్తువులను స్వాధీనం చేసుకొని,నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మల్లేశ్ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టేకుమట్ల ఎస్ఐ అమూల్య మరియు సిబ్బంది మహేందర్,వెంకటేష్, రామకృష్ణల ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.మహిళా భద్రత పోలీస్ శాఖకు ప్ర థమ ప్రాధాన్యం.ఎవరైనా మహిళలపైఅనుచితంగా ప్రవర్తించినట్లయితే క ఠిన చర్యలు తీసుకోబడతాయి. మహిళలు అపరిచిత వ్యక్తులనునమ్మకుండాసాధ్యమైనంతవరకు ప్రజా రవాణా స దుపాయాలను వినియోగించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

## ఘనంగా పాఠశాల గ్రాడ్యుయేషన్ డే

- దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం
- ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి




**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వీడ్కోలు వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, నేటి బాలలే రేపటి దేశ పౌరులని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవార్చుకోవాలని, తద్వారా తమ భావి జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 5వ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలల్లో (6వ తరగతి) చేరబోతు న్న విద్యార్థులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉన్నందున వేసవి సెలవుల్లో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇండ్ల సూరయ్య, అనిల్ కుమార్ పూదోట, మర్రి రాజు, కొర్పొజు మంజులరాణి, కన్యధార అనిల్ కుమార్, భూక్యా క్రాంతి, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూసర్వే పూర్తి



**వర్ధన్నపేట, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట పట్టణ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిపాదించిన 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన భూసర్వేను అధికారులు గురువారం నిర్వహించారు.వర్ధన్నపేట శాసనసభ సభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈ సర్వే కార్యక్రమం చేపట్టబడింది. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో సర్వేయర్ గీత, గోపి, జీపీవో రమేష్‌బృందం కలిసి స్థలాన్ని పరిశీలించింది. ఈ సర్వేలో భాగంగా మొత్తం 7.9 గుంటల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ, త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. 100 పడకలతో నిర్మించబడనున్న ఈ ఆధునిక ఆసుపత్రి వర్ధన్నపేట ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించడంతో పాటు, ప్రాంతీయ ఆరోగ్య రంగంలో కొత్త దశకు నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతవత్ శిబరాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు (1వ వార్డు), నూనావత్ కమ్లి కీమా నాయక్ (4వ వార్డు), తిరుపల్లి వాణి కుమారస్వామి (12వ వార్డు), ఈగ దామోదర్ (11వ వార్డు)తో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే వర్ధన్నపేట ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రజల్లో ఆశలు మరింత పెరిగాయి.

## ఉమ్మడి వరంగల్ జిల్లా రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షుడిగా సంగెం రమేష్ నియామకం

**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ నియమితులయ్యారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని వైస్సార్ భవన్ లో రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్య అతిథిగా హాజరై, రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంగెం రమేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రజకుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు అంకితభావంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, ఈస్ట్ కన్వీనర్ నార్ల గిరి కుమారస్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం,ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు

- పారదర్శకంగా పరిశీలించి నూతన కార్డుల జారీకి చర్యలు
- జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ డా. సత్య శారద



**వరంగల్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ డా. సత్య శారద తెలిపారు. గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా కార్డులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి పాత్రికేయుడికి అక్రిడిటేషన్ కార్డు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026–28 సంవత్సరాలకు సంబంధించిన నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అర్హత మేరకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, ఎవరూ ఆందోళన చెందకుండా జర్నలిస్టులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీఆర్వో ప్రేమలత, కమిటీ సభ్యులు శ్రీరాం రాంచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బోడిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా, బొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

- ప్రారంభించిన మండల నాయకులు
- సాకరమౌతున్న పేదల సొంతింటి కల


**ఖానాపురం /ఏప్రిల్: 23 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం మంగళ వారిపేటలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిర్మించిన ఇంటిని మండల నాయకులు ప్రారంభించారు. గ్రామంలోని రేక శ్రీనివాస్ గౌడ్, ఏలేంద్ర దంపతుల ఆహ్వానం మేరకు ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించిన గృహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో నిరుపేదలు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షలు నగదు సహాయం అందజేస్తుందన్నారు.



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఎస్సై రవికుమార్ సస్పెండ్

**నర్సంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఎస్ఐ సస్పెన్షన్కు గురయ్యారు. తప్పు చేస్తే ఉపేక్షించేది లేదంటూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ పై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఎస్సైని సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.





# దాహం తీర్చాల్సిన కుండలో.. ప్రాణం తీసే 'జెర్రి'..!

- కాపులకనపర్తి చలివేంద్రంలో నిర్లక్ష్యం పరాకాష్ఠ
- అపరిశుభ్రత పై మండిపడుతున్న గ్రామస్థులు

**సంగెం,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** ఎండలు మండిపోతున్నాయి..గొంతు తడుపుకుందామని వెళ్తే అక్కడ మృత్యువు జెర్రి రూపంలో ఎదురైంది..సంగెం మండలం కాపులకనపర్తి గ్రామ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.వివరాలలోకి వెళితే.. మధ్యాహ్నం తీవ్రమైన ఎండలో దాహం తీర్చుకోవడానికి చలివేంద్రం వద్దకు వెళ్లిన ప్రయాణికులకు నీటి కుండలో జెర్రి తేలుతూ కనిపించింది.అది చూసిన జనం ఒక్కసారిగా హడలిపోయారు.ఏమాత్రం గమనించకుండా ఆ నీటిని తాగి ఉంటే పరిస్థితి ఏమిటని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గాలికొదిలేసిన పరిశుభ్రత:**
చలివేంద్రం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారే తప్ప,కుండలను శుభ్రం చేయడం,తాజాగా నీటిని నింపడం వంటి పనులు మరచిపోయారు.



**ప్లాస్టిక్ హల్చల్:**
ఒకవైపు ప్లాస్టిక్ నిషేధం అంటున్న అధికారులు,ఇక్కడ మాత్రం తాగునీటి కోసం ప్రమాదకరమైన ప్లాస్టిక్ గ్లాసులనే వాడుతుండటం విడ్డూరం.

**అధికారుల నిద్ర ఎప్పుడు వీడేను..?**
గ్రామ పంచాయతీ పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషపూరిత కీటకాలు కుండల్లో చేరుతున్నాయని స్థానికులు ధ్వజమెత్తుతున్నారు.ఇప్పటికైనా వ్యాధులు ప్రబలకముందే,ప్రాణాపాయం జరగక ముందే గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చలివేంద్రాన్ని శుభ్రం చేయించాలని,తాగునీటి కుండల పై సరైన మూతలు ఉంచి,ప్రతిరోజూ పర్యవేక్షించాలని కాపులకనపర్తి ప్రజలు గట్టిగా కోరుతున్నారు

## తల్లిదండ్రులు, గురువుల కలయికతో విద్యాభివృద్ధికి బాటలు

- కన్నుల పండువగా పేరెంట్, టీచర్ మీటింగ్
- రంగశాయిపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పిటిఎం నిర్వహణ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం పిటిఎం సమావేశం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊట్కూరి అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, వచ్చే విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో ప్రీ–ప్రైమరీ తరగతులను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదనంగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, రాగిజావ, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, మూడు జతల యూనిఫాం, టై, బెల్ట్, షూస్, గుర్తింపు కార్డు వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపి ఆర్థిక భారాన్ని మోసుకోవడం కంటే ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వీరాచారి, ప్రవీణ్ కుమార్, సునీల్ కుమార్, జ్యోతి, ఉషారాణి మరియు సుమారు 150 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**గీసుగొండ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్కుర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కనీస మద్దతు ధరగా రూ 2400 చెల్లిస్తు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని అన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్,రైతు భరోసా, రైతు బీమా,ఏకకాలంలో రెండు లక్షలలో రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.